పాలకుర్తి
# వాణి
మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 115 | బుధవారం, 14 జనవరి 2026


## భారీ వృక్షాలు.. భలే ఉన్నాయి..

- పాలకుర్తిలో భక్తులకు ఆహ్లాదకర వాతావరణం

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి:** చారిత్రక ప్రాంతం పాలకుర్తి పరిసరాల్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. ముఖ్యంగా సోమేశ్వరాలయ దర్శనానికి వచ్చే భక్తులు ఈ ప్రాంతం భలే ఉందంటూ కితాబిస్తున్నారు. పాలకుర్తి - స్టేషన్ ఘన్ పూర్ ప్రధాన రహదారిపై భారీ వృక్షాలు ఉండడంతో ఆయా వృక్షాల చెట్ల కొమ్మలు రోడ్డు కిరువైపులా అల్లుకున్నాయి. దీంతో ఈ మార్గం గుండా ప్రయాణం చేసే ప్రయాణికులు, భక్తులు భలే ఉందంటూ కొనియాడుతున్నారు.




WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




# ఆరోగ్యం ఉంటే ఏదైనా సాధించవచ్చు

**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** ప్రతి వ్యక్తికి ఆరోగ్యం తర్వాతే ఏదైనా అని ఆరోగ్యం బాగుంటేనే మనిషి ప్రతీదీ సాధించగలడని లయన్స్ ఇంటర్నేషనల్ 320 ఎఫ్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ చంద్రశేఖర్ ఆర్య అన్నారు. స్టేషన్ ఘనపురం రెవెన్యూ డివిజన్ కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శివునిపల్లి ఆవరణలో లయన్స్ క్లబ్ శివునిపల్లి ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు.. ఈ క్యాంప్ లో గుండె జబ్బులకు సంబంధించిన.. కీళ్ల నొప్పులు.. కంటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ లయన్ చంద్రశేఖర్ ఆర్య మాట్లాడుతూ లయన్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు లయన్ మెల్విన్ జోన్స్ జయంతి సందర్భంగా శివునిపల్లి క్లబ్ ఈ మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయమన్నారు .ఈ వైద్య శిబిరంలో సుమారు 150మంది వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు... ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ 320ఎఫ్ జిల్లా ఒకటవ ఉప గవర్నర్ లయన్ పుట్టా హరికిషన్ రెడ్డి.మాజీ గవర్నర్ లయన్ కొత్తపల్లి జాన్ బన్నీ.. రీజియన్ చైర్మన్ లయన్ పొన్నాల సంయుక్త... రీజియన్ కార్యదర్శి లయన్ బొమ్మినేని నర్సింహా రెడ్డి.. హై స్కూల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు లయన్ కుసుమ రమేష్... జోన్ చైర్మన్ లయన్ కరుణాకర్ రెడ్డి..లయన్స్ క్లబ్ శివునిపల్లి అధ్యక్షుడు లయన్ గౌరిశెట్టి అనిల్.. చార్టర్ అధ్యక్షుడు లయన్ మంగు జయప్రకాశ్.. కార్యదర్శి లయన్ భాశెట్టి హరిప్రసాద్, పులి వినయ్ కుమార్,మాజీ అధ్యక్షుడు లయన్ మహ్మద్ దస్తగిరి,జఫర్ గఢ్ క్లబ్ అధ్యక్షుడు లయన్ మామిడాల పూర్ణచందర్.. ఘనపురం క్లబ్ అధ్యక్షుడు లయన్ కోతి అశోక్, మాజీ జోన్ చైర్మన్ లయన్ ఆమంచ మధుసూదన్, సభ్యులు లయన్ తుమ్మనపల్లి కిరణ్, లయన్ మాచర్ల శ్రీనివాస్.. మెడికవర్ హాస్పిటల్ డాక్టర్లు షఫీ..వినీత్, కార్తీక్,శరత్ ఐ విజన్ సిబ్బంది,వాసన్ ఐ కేర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఆలేటి ఎల్లవ్వ జాతరకు ఏర్పాట్లు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామ శివారులో కొలువుదిరిన ఆలేటి ఎల్లవ్వ తల్లి ఆలయం లో పనులు ముమ్మరంగా చేపట్టారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయం వద్ద సదుపాయాలు సౌకర్యాలు కల్పిస్తున్నట్లు సర్పంచ్ జిట్టబోయిన రమ్య ప్రశాంత్ తెలిపారు. ఈనెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఆలేటి ఎల్లవ్వ ఆలయం వద్ద జాతర కొనసాగుతుంది.

# జాతరకు భారీ బందోబస్తు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామ శివారులోని ఆలేటి ఎల్లవ్వ ఆలయం వద్ద ఈనెల 16వ తేదీన జరిగే జాతర బందోబస్త్ ను వర్ధన్నపేట ఏసిపి సిఐ నరసయ్య, సీఐ జానకిరామ్ రెడ్డి, ఎస్సై దూలం పవన్ కుమార్ పోలీసులు బందోబస్తును పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా పోలీసులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. సర్పంచ్ జిట్టబోయిన రమ్య ప్రశాంత్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ ఉన్నారు.






## గాదె ఇన్నయ్య కేసులో ఎన్ఐఏ దర్యాప్తు

# ముమ్మరం

**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ జిల్లా జాఫర్‌గఢ్ మండలంలో గాదె ఇన్నయ్యకు సంబంధించిన కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) దర్యాప్తును మరింత ముమ్మరం చేసింది. ఉపా చట్టం కింద గాదె ఇన్నయ్యను గతంలో అరెస్టు చేసి హైదరాబాద్ చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉంచారు. ఈ కేసులో భాగంగా జాఫర్‌గఢ్ మండలంలోని ఓ అనాథాశ్రమంలో ఎన్ఐఏ అధికారులు మళ్లీ సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో కీలక డాక్యుమెంట్లు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పత్రాలు, లక్షల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో

# సంక్రాంతి ముగ్గుల పోటీలు

**పాలకుర్తి వాణి, తొర్రూరు :** సంక్రాంతి పర్వదిన పురస్కరించుకొని బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలోపాలకుర్తి నియోజకవర్గంలో తొర్రురు మున్సిపాలిటీ కేంద్రంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎర్రబెల్లి ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉషా దయాకర్ రావు హాజరై పోటీలో పాల్గొని గెలుపొందిన యువతులకు, మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ అసమర్ధ పాలనలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల,మునిసిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ, సీనియర్ నాయకులు కార్యకర్తలు యూత్ సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.



## మినీమేడారం జాతరకు

# నిరంతరాయ విద్యుత్ సరఫరా



**పాలకుర్తి వాణి, స్టేషన్ ఘన్‌పూర్ :** స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలోని ఇప్పగూడెం శివారు మినీ మేడారం జాతర ఉత్సవాలు జరిగే ప్రాంతంలో ఘనపూర్ ఆపరేషన్ డిఈ బి.సారయ్యతో కలిసి ఎన్పిడిసిఎల్ జనగాం జిల్లా (ఎస్ఈ) చెరుకు సంపత్ రెడ్డి పర్యవేక్షించారు.ఈసందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ జిల్లా పరిధిలో మినీ మేడారం జాతరజరిగే ప్రాంతాల్లో ఎప్పటిలాగే నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు,జాతర ప్రాంతాల్లో ప్రత్యేక విద్యుత్ (నియంత్రికలు) ట్రాన్స్ఫార్మర్లతో పాటు ,ప్రత్యేక 11కేవి,ఎల్టీ లైన్లను అందుబాటులో ఉంచామన్నారు.ఈ కార్యక్రమంలో ఘనపూర్ (ఏడిఈ) పి.రణధీర్ రెడ్డి,శివునిపల్లి (ఏఈ) శివ కుమార్,సిబ్బంది లైన్ ఇన్స్పెక్టర్ కాలురామ్,లైన్మెన్ సాయి బాబు,గుత్తేదార్,ప్రజా ప్రతినిధులు,అన్మ్యాండ్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341